క్లుప్తంగా

అందరికీ షబ్బే బరాత్ శుభాకాంక్షలు

మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట జిల్లా ప్రజలకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో షబ్బే బరాత్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలందరూ రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతో పాటు రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఆలయ గోపుర నిర్మాణానికి విరాళం



నగదు అందిస్తున్న సర్పంచ్ దంపతులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మధిర కాకులగడ్డలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ దంపతులు కందూరి కనకవ్వ ఐలయ్యలు పెద్దమ్మ ఆలయంపై ఏర్పాటు చేసే గోపురం నిర్మాణానికి అయిన రూ.2.50లక్షలను ముదిరాజ్ కులస్తులకు మంగళవారం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో వివిధ కుల సంఘాల ఆలయాల నిర్మాణాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం నాయకులు కంకణాల పెద్ద కిష్టయ్య, తోడేటి కనకయ్య, లస్కర్ కనకయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



చెక్కు అందిస్తున్న కో-ఆప్షన్ మెంబర్ అహ్మద్

మిరుదొడ్డి(దుబ్బాక): నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని కో-ఆప్షన్ మెంబర్ ఎండీ.అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన రేహన్ బేగంకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దిలీప్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్, మల్లయ్య, నాగరాజు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హోమం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న బ్రాహ్మణులు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో పాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకొని క్షేత్రం నిర్వాహకుడు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తిహవచనంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. విజయదుర్గా మాతకు, సంతాన మల్లికార్జున స్వామికి విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం నవావరణ హవనం, పూర్ణాహుతి నిర్వహించారు. సుహాసినులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. హోలీ పండగ సందర్భంగా క్షేత్రంకు భక్తులు పోటెత్తారు.

కేసీఆర్ కిట్ అందజేత



కేసీఆర్ కిట్‌ను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నార్మల్ డెలవరీ అయిన మహిళకు ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి మంగళవారం కేసీఆర్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆస్పత్రి సిబ్బంది నార్మల్ డెలవరీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ నర్సు పావని, ఏఎన్ఎం అనిత, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబురం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ఎక్కడ చూసినా రంగుల హరివిల్లు విరబూసింది. వయసుతో సంబంధం లేకుండా చిన్నారులు, యువత, పెద్దలు ఇలా అన్ని వయసుల వారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండగను జరుపుకున్నారు.
ఈ సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణాల్లోని కాలనీల్లో, చౌరస్తాల్లో డీజే పాటలకు అనుగుణంగా యువత నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.



దుబ్బాకటౌన్: బీజేపీ శ్రేణులతో కలిసి సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సిద్దిపేటజోన్: కోమటిచెరువు వద్ద ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు



దుబ్బాకటౌన్: సంబురాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత



సిద్దిపేట 24వ వార్డులో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేటలో డీసీపీ మహేందర్‌కు రంగులు చల్లుతున్న పోలీస్ అధికారులు, సిబ్బంది



సిద్దిపేటజోన్: హోలీ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులో..



గజ్వేల్‌లో..



మిరుదొడ్డిలో..



నంగునూరు(సిద్దిపేట): హోలీ వేడుకల్లో యువకులు



వర్గల్‌లో..



సిద్దిపేట డిగ్రీ కాలేజీ మైదానంలో సంబురాలు జరుపుకుంటున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): పాములపర్తిలో..



కొండపాక(గజ్వేల్): దుద్దెడలో ఒకే రంగు దుస్తులతో జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు



గజ్వేల్‌లో చిన్నారులతో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



దుబ్బాకలో హోలీ సంబురాలు



చేర్యాలలో చిన్నారుల సందడి



సిద్దిపేటలో రంగులు చల్లుకుంటున్న దృశ్యం



సిద్దిపేటలో రంగురంగులతో సెల్ఫీ ఆనందం..



దుబ్బాకరూరల్: సంబరాల్లో యూత్ సభ్యులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సంబురాల్లో యువకులు



సిద్దిపేటలో యువతుల సందడి

కనుల పండువగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని గిరాయిపల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి సహిత నవగ్రహ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. సర్పంచ్ కాసపురం సంజీవరెడ్డి అధ్యక్షతన బ్రాహ్మణులు అజయ్‌చార్యుల మంత్రోచ్చారణల మధ్య మంగళవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, ఆంజనేయస్వామి చందనోత్సవం ఫల, పుష్ప, ధన ధాన్య, శయ్యాధిమాసాలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, పూర్ణాహుతి, తీర్థ గోష్టి తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఉదయం 7.55 నిమిషాలకు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తామని సర్పంచ్ సంజీవరెడ్డి తెలిపారు.

సభ ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఈ నెల 8న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (మల్టీ పర్పస్)లో ఏర్పాటు చేస్తున్న సభలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. సభ సమావేశానికి రానున్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా సంగమేశ్వరస్వామి ఉత్సవాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొట్టాలలో సంగమేశ్వరస్వామి ఆలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతరలో భాగంగా మంగళవారం హోలీ సందర్భంగా ఆలయంలోని శివలింగానికి ఆలయ అర్చకుడు తమ్మలి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద బండ్లను ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరహరి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, ఉపసర్పంచ్ మాధవారెడ్డి, వెల్మకన్న సర్పంచ్ రాజేందర్, నాయకులు గౌరీరెడ్డి, అశోక్, రమేశ్‌గౌడ్, రాయగిరి, ఎల్లం పాల్గొన్నారు.



బండ్ల ఊరేగింపులో భక్తులు


విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ

దుబ్బాకరూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర శర్మ, ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ మంజుల బాల్‌నర్సుగౌడ్, మహేశ్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆనందయ్య జాతర



రథోత్సవంలో మహిళలు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేట ఆనందయ్య మఠంలో ఆనందయ్య జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్వామి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. రథోత్సవం, అన్నపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు వెల్దుర్తి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఆరోగ్య మహిళా పథకాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీపీ స్వరూప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

నాసిరకం.. నాణ్యత లోపం



కొత్తగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనం

- అధికారుల పర్యవేక్షణ కరువు
- రూ.కోట్ల నిధులు వృథా



నాసిరకం కంకర

హుస్నాబాద్: మున్సిపల్ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. కానీ అధికారుల పర్యవేక్షణ కరువవడంతో భవనాల నిర్మాణాలను గుత్తేదారులు ఇష్టానుసారంగా నాణ్యత లోపంతో చేపడుతున్నారు. దీంతో లక్షల నిధులు వృథా అవుతున్నాయి. ఏళ్లుగా ఉండాల్సిన భవనాలు మూన్నాళ్ల ముచ్చటగా మూరుతున్నాయి. మున్సిపల్ కార్యాలయ కొత్త భవనాన్ని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దాదాపు రూ.3కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిర్మిస్తున్న భవనాన్ని నాసిరకం ఇసుక, కంకర ఉపయోగించి పనులు చేపడుతున్నారు. 20 ఎంఎం కంకర ఉపయోగించాల్సిన కాంట్రాక్టర్ తక్కువ ఎంఎం కంకరతో పనులు చేపడుతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు కొనసాగిస్తున్నాడు. భవనానికి సరిగా క్యూరింగ్ చేయకుండా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. సరిగా నీళ్లు పట్టకుంటే భవనం పగుళ్లు పట్టి వర్షానికి గోడలు పదును పట్టే అవకాశం ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవనాన్ని నాసిరకంగా నిర్మిస్తే ఎక్కువ కాలం మన్నికగా ఉండే అవకాశం ఉండదు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యను వివరణ కోరగా.. మున్సిపల్ ఏఈని పంపించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దేశపతి ఎంపికపై హర్షం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రముఖ కవి, రచయిత, గాయకుడు, మంజీరా రచయితల సంఘం మాజీ అధ్యక్షుడు దేశపతి శ్రీనివాస్ శాసన మండలి సభ్యుడిగా ఎంపిక చేయడంపై మంజీరా రచయితల సంఘం నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. రెండున్నర దశాబ్దాల కాలం పాటు తెలంగాణ సమాజాన్ని మాట, పాట, ప్రసంగం ద్వారా ఎంతగానో ప్రభావితం చేసిన తెలంగాణ వెంట వెంటాడే గొంతుకగా వాగ్గేయకారులు దేశపతి శ్రీనివాస్ తెలంగాణ సమాజ చైతన్యానికి ఎంతగానో కృషి చేశారన్నారు. శ్రీనివాస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపై మంజీరా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి, కార్యదర్శి యాదగిరి, కొమురవెల్లి అంజయ్య, తైదల అంజయ్య, పప్పుల రాజిరెడ్డి, ఎస్ భగవాన్‌రెడ్డి, పోన్నాల బాలయ్య, తోట అశోక్, గంభీరావుపేట యాదగిరి, రాజశేఖర్, లక్ష్మారెడ్డి, సుధాకర్, సత్యకుమార్, మిమిక్రీ మధు, మంజీరా రచయితల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

గజ్వేల్: తెలంగాణ ఉద్యమంలో తన మాట, పాటతో లక్షలాదిమందిని కదలించిన కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తనను నమ్ముకున్న ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తారని చెప్పడానికి దేశపతి శ్రీనివాస్‌ను ఉదాహరణగా అభివర్ణించారు. టీచర్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర గొప్పదని చెప్పారు.